

# మనం

తూర్పు పశ్చిమ, జిల్లాలు

మంగళవారం
22-07- 2025

4 పేజీలు




# ధూపదీప నైవేద్యం పథకం క్రింద 5 దేవాలయాలు ఎంపిక

నిడదవోలు రూరల్ మండలంలోని కంసాలిపాలెం, సూరాపురం, పెరవలి మండలంలో తీపర్రు, ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలో ఎంపిక చేసిన ఒక్కో దేవాలయానికి ప్రతి నెలా రూ.10వేల ఆర్థిక సాయం

రూ.7వేలు దేవాలయ అర్చకుడికి, రూ.3 వేలు ధూప, దీప, నైవేద్యాలకు వినియోగించాల్సి ఉంటుందని మంత్రి దుర్గేష్ వెల్లడి

ప్రభుత్వ సాయంతో నిర్వరామంగా ధూప దీప నైవేద్య కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్న మంత్రి దుర్గేష్

ఆలయాల్లో సేవలు నిర్వహిస్తున్న అర్చకులకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందన్న మంత్రి దుర్గేష్

త్వరలోనే మరిన్ని ఆలయాలు ఎంపికకు కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ



నిడదవోలు జూలై 21 మనం న్యూస్ మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలు నియోజకవర్గంలో తక్కువ ఆదాయంతో నడుస్తున్న 5 దేవాలయాలు ధూపదీప నైవేద్యం పథకం క్రింద ఎంపికయ్యాయి. ఈ విషయాన్ని మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా నిడదవోలు రూరల్ మండలం కంసాలిపాలెం లోని శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, సూరాపురం గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం, పెరవలి మండలంలో తీపర్రు గ్రామంలోని శ్రీ చింతాలమ్మ అమ్మవారి దేవాలయం మరియు శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామివార్ల దేవస్థానం, ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలోని శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ధూప, దీప, నైవేద్యాలు నిర్వహణకు ప్రభుత్వం తరపున ప్రతి నెలా రూ.10వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. పథకంలో భాగంగా రూ.7 వేలు అర్చకుడికి, రూ.3 వేలు ధూప, దీప, నైవేద్యానికి వినియోగించాల్సి ఉంటుందన్నారు. సంబంధిత సొమ్ము ప్రతి నెలా అర్చకుడి ఖాతాలో ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వం జమచేయనుందన్నారు. తద్వారా ప్రతి రోజూ ఆయా దేవాలయాల్లో నిత్యం దీపం వెలిగించి, ధూప, దీప, నైవేద్యాలు అమలు అవుతాయన్నారు. కూటమి ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో ఎంపిక చేసిన దేవాలయాల్లో నిర్వరామంగా ధూప దీప నైవేద్య కార్యక్రమాలు కొనసాగుతాయని, అంతేగాక ఆలయాల్లో సేవలు నిర్వహిస్తున్న అర్చకులకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు. త్వరలోనే మరిన్ని ఆలయాలు ఎంపికయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, దేవదాయ, ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# గడిచిన ఐదేళ్లలో 610 కళాఖండాల స్వాధీనం

లి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి



**ఏలూరు, జులై 21, మనం బ్యూరో :** గడిచిన ఐదేళ్లలో భారతీయ కళాఖండాల దొంగతనం, ఇతర దేశాల నుండి స్వాధీనం చేసుకున్న దొంగిలించబడిన భారతీయ కళాఖండాల వివరాలపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. గత ఐదేళ్లలో ఆస్ట్రేలియా, కెనడా, ఇటలీ, థాయిలాండ్, యూకే, యూఎస్ఏ నుంచి మొత్తం 610 కళాఖండాలను స్వాధీనం చేసుకున్నామని, ఏపీకి సంబంధించి తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు గోలింగేశ్వర ఆలయానికి సంబంధించిన నంది శిల్పాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. భారత పురావస్తు సర్వే తన అధికార పరిధిలోని రక్షిత స్మారక చిహ్నాలు, ప్రదేశాలు మరియు మ్యూజియంలకు సంబంధించి దొంగతనాల కేసుల వివరాలు సేకరిస్తుందని, దొంగిలించబడిన భారతీయ కళాఖండాలు మరియు వాటి పునరుద్ధరణ గురించి అవగాహన పెంచడానికి ప్రభుత్వం ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని కేంద్ర మంత్రి స్పష్టం చేసారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు

# ప్రజా ఫిర్యాదుల సేకరణ

కార్యక్రమండి ఎస్పి యు.రవిచంద్ర ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 21(మనం న్యూస్) :** సోమవారంనాడు ఉదయం 10.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం లో జంగారెడ్డిగూడెం డిఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు వారి యొక్క సమస్యల పట్ల జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి వారిని స్వయంగా కలిసి వారి యొక్క సమస్యలను డీఎస్పీ కి తెలియజేశారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి జంగారెడ్డిగూడెం చింతలపూడి సర్కిల్ ఆఫీసులు మరియు సబ్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ లలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ యొక్క ఆదేశాల తో నిర్వహించామని ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం డిఎస్పి యు.రవిచంద్రతెలియజేసినారు.

# మంత్రి నిమ్మల ను మర్యాద పూర్వకం గా కలసిన ఎ డి మురళికృష్ణ



**పాలకొల్లు, జూలై 21,మనం ప్రతి నిధి :** పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకులుగా పి మురళీకృష్ణ సోమవారం జాయిన్ అవ్వడం జరిగింది. ఈయన తాడేపల్లిగూడెం సహాయ సంచాలకులుగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై రావడం జరిగింది. పాలకొల్లు లో కూడా ఎ డి గా సేవలాందించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల ను మర్యాద పూర్వకం గా ఎ డి ఏ మురళికృష్ణ కలిశారు.

# క్షీరారామం లో మొదటి సప్త ప్రదక్షిణాలు కార్యక్రమం విజయవంతం



**పాలకొల్లు, జూలై 21,మనం ప్రతినిధి** పాలకొల్లు పట్టణములో వెంచేసి యున్న శ్రీ క్షీరా రామలింగేశ్వరా స్వామి వారి దేవస్థానం నందు సోమవారము సప్త ప్రదిక్షిణాలు ఏడు వారములు పూర్తి అయిన సందర్భంము గా దేవస్థానం వారి తరుపున ధన్యవాదములు తెలుతూ ఇకపై సప్త ప్రదిక్షిణాలు కంటిన్యూ అవుతాయి అని భక్తులు కు ముఖ్యముగా తెలియజేయుచున్నాము. సోమవారం భక్తులు సుమారు గా 4000 మంది పై బడి స్వామి వారిని దర్శనం చేసుకొన్నారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచర్ల శ్రీనివాసరావు ,ఆలయ ప్రధాన అర్చకులు కిష్టప్ప , అనిల్ సుప్రింటెండెంట్ పి వాసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూలిపోతున్నగండి...పట్టించుకోని ఇరిగేషన్ యంత్రాంగం

**గొల్లప్రోలు21జూలై మనం న్యూస్.** గొల్లప్రోలు పట్టణ పరిధినక్కల కండి కాలువగట్టుగండి కూలిపోతుందని స్థానిక రైతులుఆవేదనవ్యక్తంచేస్తున్న న్నారు.ఇదిగో చూడండి 16 లక్షల.70 వేల రూపాయల ప్రభుత్వ నిధులతో ఇటీవల తొలకరి వరిసాగులోపూడ్చినటువంటి కాలువగట్టుగండి దుస్థితి ఇదండీఅండలుఅండలుగా నక్కల కండి కాలువలోకి జారిపోతుంది ఇప్పటికే గొల్లప్రోలు మండలంలో 5000 ఎకరాలలో తొలకరి ఓరి సాగు రైతులు నష్టపోయారు మళ్లీ తొలకరి సీజన్ రాకముందే గొల్లప్రోలు నక్కల కండికాలువగట్టుజారిపోయేందుకు సిద్ధంగా ఉందిఅని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కాలువ గట్టు గండి పునర్నిర్మాణానికి. చర్యలు చేపట్టాలని గొల్లప్రోలు మండలం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే గడిచిన తొలకరి సాగులో ఒక్కొక్కఎకరాలకి25000 చొప్పున రైతులు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఈ గండి కారణంగాతొండంగిగొల్లప్రోలుమండలం.రైతులపంటపొలాలపై ప్రభావం కనిపిస్తుందన్నారునక్కల కండి ఏరు ఉధృతంగాప్రవహిస్తేకూటమిప్రభుత్వ0 విడుదలచేసిన 16 లక్షలరూపాయ గంగపాలుఅవ్వకతప్పదని ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే గిట్టుబాటు లేని ధాన్యంధరతో రైతన్నలు అప్పుల ఊబిలో చిక్కుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ గొల్లప్రోలునక్కలకండి గండి



పునర్నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని లేనిపక్షంలో 5000 ఎకరాల పంట పొలాలకు రైతులు క్రాప్ డే ప్రకటించే అవసరం ఏర్పడుతుందని గొల్లప్రోలు తొండంగి మండలాల అన్నదాతలు అభిప్రాయ పడుతున్నారు అలాగే కాకినాడ జిల్లా కలెక్టర్ శాన్మోహన్ నాసిరకంగా గండి పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్ ఇరిగేష న్ అధికారులపైన ప్రభుత్వ చట్టపర మైనచర్యలు చేపట్టాలని అన్నదా తలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో 5 ఎకరాల పంట భూములకు క్రాఫ్ హాలిడే జరుగుతుందని హెచ్చరించా రు...

# దళిత వాడల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం వివక్ష చూప వద్దు.

**గొల్లప్రోలు21జూలై మనం న్యూస్.** గొల్లప్రోలు పట్టణ పరిధినక్కల కండి కాలువగట్టుగండి కూలిపోతుందని స్థానిక రైతులుఆవేదనవ్యక్తంచేస్తున్న న్నారు.ఇదిగో చూడండి 16 లక్షల.70 వేల రూపాయల ప్రభుత్వ నిధులతో ఇటీవల తొలకరి వరిసాగులోపూడ్చినటువంటి కాలువగట్టుగండి దుస్థితి ఇదండీఅండలుఅండలుగా నక్కల కండి కాలువలోకి జారిపోతుంది ఇప్పటికే గొల్లప్రోలు మండలంలో 5000 ఎకరాలలో తొలకరి ఓరి సాగు రైతులు నష్టపోయారు మళ్లీ తొలకరి సీజన్ రాకముందే గొల్లప్రోలు నక్కల కండికాలువగట్టుజారిపోయేందుకు సిద్ధంగా ఉందిఅని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కాలువ గట్టు గండి పునర్నిర్మాణానికి. చర్యలు చేపట్టాలని గొల్లప్రోలు మండలం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే గడిచిన తొలకరి సాగులో ఒక్కొక్కఎకరాలకి25000 చొప్పున రైతులు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఈ గండి కారణంగాతొండంగిగొల్లప్రోలుమండలం.రైతులపంటపొలాలపై ప్రభావం కనిపిస్తుందన్నారునక్కల కండి ఏరు ఉధృతంగాప్రవహిస్తేకూటమిప్రభుత్వ0 విడుదలచేసిన 16 లక్షలరూపాయ గంగపాలుఅవ్వకతప్పదని ఆందోళన చెందుతున్నారు



ఇప్పటికే గిట్టుబాటు లేని ధాన్యంధరతో రైతన్నలు అప్పుల ఊబిలో చిక్కుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ గొల్లప్రోలునక్కలకండి గండి పునర్నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని లేనిపక్షంలో 5000 ఎకరాల పంట పొలాలకు రైతులు క్రాప్ డే ప్రకటించే అవసరం ఏర్పడుతుందని గొల్లప్రోలు తొండంగి మండలాల అన్నదాతలు అభిప్రాయ పడుతున్నారు అలాగే కాకినాడ జిల్లా కలెక్టర్ శాన్మోహన్ నాసిరకంగా గండి పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్ ఇరిగేష న్ అధికారులపైన ప్రభుత్వ చట్టపర మైనచర్యలు చేపట్టాలని



అన్నదా తలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో 5 ఎకరాల పంట భూములకు క్రాఫ్ హాలిడే జరుగుతుందని హెచ్చరించా రు...

# రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరుపమానం

### -9వ వార్షికోత్సవంలో నన్నయ విసి ప్రసన్నశ్రీ తో సహా పలువురు ప్రశంస

### -4గురు సేవా ప్రముఖులకు సత్కారం -


### 19మందికి మహోపాధ్యాయ పురస్కారాలు

**రాజమహేంద్రవరం, జూలై 21, మనం న్యూస్** : ప్రతిభ గల ఉత్తమ విద్యార్థులకు చేయూతనిస్తూ, మరోపక్క పలు కార్యక్రమాలు చేస్తున్న రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరుపమానమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విసి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తో సహా పలువురు ప్రశంసించారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఆదివారం రాత్రి ట్రస్ట్ 9వ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెసిడెంట్ గొర్రిపాటి భాస్కరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విసి ప్రసన్నశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొంటూ, బతికి ఉన్నపుడు మనం చేసే మంచి పనులే ఆతర్వాత మరణించిన తర్వాత కూడా మనల్ని బతికిస్తాయని అన్నారు. ఇంతమంది మంచి మనుషులు మంచి ఉద్దేశ్యంతో ట్రస్ట్ పెట్టి, మంచి కార్యక్రమాలు చేయడం నిజంగా అభినందనీయమని అన్నారు. 19మంది గురువులకు సత్కారం చేయడాన్ని ఆమె ప్రస్తావిస్తూ, పుట్టిన ప్రతిమనిషికీ ఏదో ఒక ప్రతిభ ఉంటుందని, దాని బయటకు తీసి సమాజానికి ఉపయోగ పడేలా చేసేది ఉపాధ్యాయులేనని ఆమె అన్నారు. సమాజమే క్లాస్ రూమ్ అని అందులో ప్రేమను పంచేవాళ్లే ఉపాధ్యాయులను ఆమె అభివర్ణించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ప్రతిభ గల పేద విద్యార్థులకు రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ సాయం చేయడమే కాకుండా




సమాజంలో కీలకమైన గురువులను సత్కరించడం, ప్రముఖులను సత్కరించడం అభినందనీయమని అన్నారు. తాను కూడా ఎస్ కె వి టి కాలేజీలో లెక్చరర్ గా చేసానని ఆయన చెబుతూ ఆనాటి విశేషాలను పంచుకున్నారు. ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు మాట్లాడుతూ రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ఇలాగే కొనసాగించాలని, తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. జగన్ ఆర్థోకేర్ డా. శ్రీ యస్.జగన్ మోహన్, తదితరులు మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ఆర్.సి.హెచ్.వెంకటరావు, గౌతమీ గ్రంథాలయం గెజిటెడ్ లైబ్రేరియన్ ఘంటా శ్రీదేవి, ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్ వి సత్యనారాయణ(రెడ్డి బాబు), ఫౌండర్ మెంబర్స్ కోళ్ల అచ్యుత రామారావు (బాబు), కొల్లు గోవింద్, ట్రెజరర్ సిరిపురపు రమేష్, తదితరులు వేదికపై ఉన్నారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న స్వర్ణాంధ్ర సేవా సమితి వ్యవస్థాపక కార్యదర్శి గుబ్బల రాంబాబు, దానవాయిపేట గాంధీపార్కు వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు,వ్యాపారవేత్త పసగడుగుల వెంకట హరినాథ్, ముందూరి మల్లికార్జునరావు లను అతిథుల చేతులమీదుగా సత్కరించారు. అందులో ఉన్నారు. అలాగే శ్రీపాద సీతామహాలక్ష్మీ సత్యవతి పేరమాంబ,ఎస్ సీతాలక్ష్మి, షేక్ మహ్మద్ ఇస్మాయిల్ తదితర 19మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మహోపాధ్యాయ పురస్కారాలు అందజేసి సత్కరించారు. ట్రస్ట్ ఫౌండర్ మెంబర్స్ చలుమూరి సత్యనారాయణ, కొత్తల గోపాలకృష్ణ, పొడిపిరెడ్డి శ్రీనివాస్, తెంటు సత్యనారాయణ, మిడతాని దుర్గాప్రసాద్, కొల్లి రాజేంద్ర, మెరపల శ్రీనివాసరావు, ఆదిరెడ్డి శ్రీనివాసు (ఎల్ ఐ సి శ్రీను), రంధి రవిసత్య శివ శ్రీనివాస్,రొంగలి బాబూరావు, వైస్ ప్రెసిడెంట్స్ గొర్రెల బాలాజీ, బండారు శంకరరావు, జాయింట్ సెక్రటరీలు పొడిపిరెడ్డి కృష్ణ, బొద్దు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ మెంబర్ అల్లు రవికుమార్, పసల శివకుమార్, రెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు, చుక్కా సూర్యనారాయణ, వంగపండు హరిహరనాథ్, అల్లు సత్యనారాయణ, కిర్ల తాతారావు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్థికంగా వెనుకబడిన మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ లు పంపిణీ చేసారు. 10వ తరగతి గవర్నమెంట్ స్కూల్స్ మెరిట్ విద్యార్థులకు పురస్కారం అందజేసారు. ట్రస్ట్ నిర్వహించిన వేసవి శిక్షణకు సహకరించిన ఉపాధ్యాయులకు సన్మానం చేసారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు.

## కనెక్టెడ్ టీవీల ప్రాధాన్యతను చాటిచెప్పిన సామ్‌సంగ్ యాడ్స్, కాంతర్ అధ్యయనం



**గాంధీనగర్ జులై 21 మనం న్యూస్:** సామ్‌సంగ్ యాడ్స్, కాంతార్‌తో కలిసి, బియాండ్ అవేర్‌నెస్ అనే సంచలనాత్మక వైట్ పేపర్ ను విడుదల చేసింది. ఇది కీలకమైన బ్రాండ్ కేపీఐలను నడిపించడంలో కనెక్టెడ్ టీవీ ప్రకటనల పర్యావరణ వ్యవస్థ పాత్రను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అధ్యయనం ఓఈఎం కనెక్టెడ్ టీవీ ప్లేయర్ పై జరిగిన మొదటి అధ్యయనాల్లో ఒకటి. ఇది మిడ్ టు లోయర్ ఫన్నెల్ మెట్రిక్‌లపై బలమైన, డేటా ఆధారిత ఇన్ సైట్స్ ను అందించడానికి చేసిన అధ్యయనం. ఇది కనెక్టెడ్ టీవీ బ్రాండ్ అనుకూలత, కొనుగోలు ఉద్దేశాన్ని ఎలా నడిపిస్తుందో ప్రకటనదారులకు స్పష్టమైన ఆధారాలను అందిస్తుంది. వివిధ పరిశ్రమలు, జనాభాల్లో సామ్‌సంగ్ స్మార్ట్ టీవీలపై క్యాంపెయిన్లకు సంబంధించి కాంతార్ నిర్వహించిన 100 కంటే ఎక్కువ బ్రాండ్ లిఫ్ట్ అధ్యయనాలను అధ్యయనం విశ్లేషించింది. ఇది నిజమైన వినియోగదారు ప్రవర్తనను ప్రభావితం చేయడంలో కనెక్టెడ్ టీవీల శక్తి స్పష్టమైన చిత్రాన్ని అందిస్తుంది..

## భక్తిశ్రద్ధలతో సుభద్ర దేవికి ఆషాడం సారే






**ముదినేపల్లి , జూలై 21 మనం న్యూస్ :** వడాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథస్వామి వారి దేవాలయంలో కొలువైయున్న శ్రీ సుభద్రా దేవికి మహిళలు భక్తిశ్రద్ధలతో ఆషాడం సారే సమర్పించుకున్నారు. గ్రామంలో ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామములో 13 గుళ్ళలో కొలువైయున్న అమ్మవార్లకు మేళతాళాలతో గ్రామంలోని మహిళలు ర్యాలీగా వచ్చి మంగళహారతులతో అమ్మవార్లకు ఆషాడం సారే సమర్పించి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు , సర్పంచ్ మరీదు దుర్గశ్రీ , మాజీ జెడ్పిటిసి వీరమల్లు రత్నకుమారి , చిలకలపల్లి నాగరాజు , కట్టా రామయ్య , మరీదు రాధ , జోగి సుబ్రహ్మణ్యం , మరీదు హనుమంతు , గుర్రపు రజని , వెలివెల పెద్దింట్లమ్మ , అనగాని వెంకటనరసమ్మ , గూడవల్లి పద్మావతి , రాజులపాటి వెంకటేశ్వరమ్మ , నక్క అప్పారావు , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామ్‌సంగ్ ఫ్యూచర్ ఫార్వర్డ్ బిజినెస్ ఎక్స్పీరియెన్స్ స్టూడియో ప్రారంభం

**గాంధీనగర్ జులై 21 మనం న్యూస్:** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ముంబైలోని గోరేగావ్ ఈస్ట్ లో ఇంటర్నేషనల్ బిజినెస్ పార్క్ ఒబెరాయ్ కామర్జ్-2 28వ అంతస్తులో అత్యాధునిక బిజినెస్ ఎక్స్‌పీరియన్స్ స్టూడియోను ఆవిష్కరించింది. ఈ భవిష్యత్తు కేంద్రీకృత స్థలం అత్యాధునిక




సామ్‌సంగ్ పరికరాల మధ్య సజావుగా పరస్పర చర్యను ప్రదర్శిస్తుంది. తద్వారా బి2బి భాగస్వాములకు విస్తృత శ్రేణి ఇంటిగ్రేటెడ్ వ్యాపార ఉత్పత్తులను అందిస్తుంది. 6,500 చదరపు అడుగుల షోరూమ్ వ్యాపార సంస్థలు విస్తృత శ్రేణి వాణిజ్య స్థితిగతులను అన్వేషించడం, ప్రణాళిక రూపకల్పన, ఆవిష్కరణలు చేయడంలో సహాయపడటానికి రూపొందించబడింది. ముంబైలోని బీఈఎస్, కంపెనీ వినూత్న ఉత్పత్తులు, బి2బి పరిష్కారాలను ప్రదర్శించే గురుగ్రామ్‌లోని సామ్‌సంగ్ విశాలమైన ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్ సెంటర్ తో చేరింది.

## చుపా చుప్స్ కొత్త టీవీసీ 'సంఝ్ కే బాహర్'




**గాంధీనగర్ జులై 21 మనం న్యూస్:** పర్ఫెట్టి వాన్ మెల్లీకి చెందిన కన్ఫెక్షనరి బ్రాండ్లలో ఒకటి చుపా చుప్స్, సరికొత్త కాంపైన్ ను విడుదల చేసింది. తీపి, పులుపుల కలయిక సాధారణ జీవితాన్ని ఏ విధంగా పూర్తిగా వినోదంగా మార్చగలదు అని ఆలోచనతో ఈ పునరుత్తేజం కలిగించే కొత్త టీవీసీ రూపొందించబడింది. కొంతమంది స్నేహితుల సమూహం క్యారమ్స్ ఆడుతున్న సాధారణ సెట్టింగ్ లో టీవీసీ ప్రారంభమైంది. అయితే వారు చుపా చుప్స్ బెల్ట్స్ ను కొరకడం ప్రారంభించిన క్షణమే, ఈ ప్రసిద్ధి చెందిన ఆట ఊహించలేనంత ఉల్లాసకరంగా మారిపోయింది. ఇదంతా కాంపైన్ యొక్క ప్రధానమైన ఆలోచన "సమఝ్ కే బాహర్ హై, జైసే చుపా చుప్స్ స్వీట్ హై యా సోర్ హైని చూపించే క్షణంగా మారిపోయింది. కాంపైన్ గురించి పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ గుంజన్ ఖేతన్ మాట్లాడుతూ, ఒగ్లీవి ద్వారా ఈ కాంపైన్ భావన రూపొందించబడిందని తెలిపారు.

# సత్వరమే అర్జీలను పరిష్కరించాలి

### – అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్

### – పీజీఆర్ఎస్ ద్వారా 17 అర్జీలు స్వీకరణ



రాజమహేంద్రవరం, జూలై 21, మనం న్యూస్ : ప్రజల నుండి అందుకున్న అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సత్వరమే పరిష్కరించాలని అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 17 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 5, రెవెన్యూకి సంబంధించి 5, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 5, వార్డు సచివాలయాలకు సంబంధించి రెండు ఉన్నాయి. సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారులకు.. వారి సమస్యలను సావధానంగా విని పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ సూచించారు. కొన్నిసార్లు ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోగా సమస్యను పరిష్కరించడంతో పాటు రీఓపెనింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. అలాగే ప్రభుత్వ సేవలు పొందేందుకుగానూ ప్రతి పౌరుడు హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా విషజ్వరాలు వ్యాప్తిచెందకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి:పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

### ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో వైద్య,పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న ఎమ్మెల్యే.



**జీలుగుమిల్లి,జూలై 21(మనం న్యూస్):** ఏలూరు జిల్లా ఏజన్సీ గ్రామాలలో వర్షాకాలం దృష్ట్యా విషజ్వరాలు ప్రబలకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు.గ్రామాలలో పారిశుద్ధ్యం జరగడానికి పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహించాలని తెలిపారు.నివాసాలలో దోమలు చేరకుండా ప్రతీఒక్కరు పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు.ఎవరికైనా అస్వస్థతగా ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే మారుమూల గ్రామాలలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్యాధికారులు తరచుగా పర్యవేక్షణ చేపట్టి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా,సకాలంలో మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## పాలకొల్లు డయాలసిస్ సెంటర్ కు వాటర్ ట్యాంక్ బహుకరణ



**పాలకొల్లు, జూలై 21,మనం ప్రతినిధి :** పాలకొల్లు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఉన్న డయాలసిస్ కేంద్రానికి అత్యవసరంగా వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్ అవసరం పడిన విషయం గత రాత్రి ఒక సీనియర్ పాత్రికేయుడు వాకర్స్ క్లబ్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ తరపున 8 వేల రూపాయల విలువైన వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్ ను సోమవారం ఉదయం 8గంటలకు డయాలసిస్ కేంద్రాల జోనల్ ఇంచార్జి వీరా సుధీర్ కు ఆసుపత్రి ఆవరణ లో అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, టెక్నీషియన్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే స్పందించి సహకారం అందించిన వాకర్స్ క్లబ్ పాలకొల్లు వారికి జోనల్ ఇంచార్జి కృతజ్ఞతలు తెలియచేశారు..

## చందపర్రు గ్రామ మాజీ సర్పంచ్ విజయ రత్నం మృతి

### నివాళులు అర్పించిన మంత్రి నిమ్మల



**పాలకొల్లు,జూలై 21,మనం ప్రతినిధి :** చందపర్రు గ్రామ మాజీ సర్పంచ్ విజయ రత్నం (51) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన కు భార్య, కుమారుడు, కుమార్తె కలరు.ఆయన మృత దేహాన్ని మంత్రినిమ్మలరామానాయుడు,ఆర్ డి ఓ దాసి రాజు,మాజీ ఎమ్మెల్సి లు అంగర రామోహన్, మేకశేషు బాబు, టీడీపీ నాయకులు కోడి విజయ భాస్కర్,పాముల రజని కుమార్, కోటి రాంబాబు సందర్శించినివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చిగురుకోట పిఎసిఎస్ అధ్యక్షునిగా చలసాని జగన్ మోహన్ రావు



**ముదినేపల్లి , జులై 21 మనం న్యూస్ :** ముదినేపల్లి మండలం చిగురుకోట పిఎసిఎస్ అధ్యక్షునిగా చలసాని జగన్ మోహన్ రావు ఏకాగ్రీవంగా త్రీ మెన్ కమిటీ ఎన్నుకుంది. సభ్యులుగా బత్రాజు శ్యామలరాజు , కంచె కోటేశ్వరరావును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం టిడిపి కో కన్వీనర్ , ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ , ఏలూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి కంతేపి పద్మ , పిఎసిఎస్ కార్యదర్శి ఎర్రంశెట్టి శేషమాధవన్ , గ్రామ పార్టీ అధ్యక్షులు గంగరాజు , కార్యదర్శి నాని , బొప్పలపూడి సత్యనారాయణ , టిడిపి నాయకులు , రైతులు , బ్యాంకు సభ్యులు పాల్గొన్నారు.ద.

## బినామీలు నడుపుతున్న రేషన్ డిపోలు పట్టించుకోని యంత్రాంగం.



**కాకినాడ జూలై21.మనం న్యూస్.** రాష్ట్రంతో పాటు ఉమ్మడితూర్పు గోదావరిజిల్లాలో సౌకబియ్యంపంపి ణీలో భాగంగా గత వైసిపి ప్రభుత్వం నియమించినటువంటి ఎండియు రేషన్ వాహనాలనుతొలగించి రేషన్ దుకాణాలను ఎన్డీఏ ప్రభుత్వంపున ప్రారంభించి ప్రభుత్వంరేషన్ డీలర్లను 1 తేదీ నుండి15 వ. తేదీ వరకు పరిమితినిబట్టిరేషన్ షాపుకార్డుదా రులకు అందుబాటులో ఉండేలా ఇటువంటి అవకతవకలు జరిగిన సహించేది లేదనిప్రభుత్వంరేషన్ దుకాణదారులక ుసూచించినాచేతివా టం.అలవాటుపడిన కొంతమంది రేషన్ డీలర్స్ఉమ్మడి తూర్పుగోదావ రిజిల్లాలో మొదటి నెలలోనే ఒక్కొక్క రేషన్ షాప్ డీలర్40 నుంచి50. వేలు మింగేసారన్నా ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయిఒకటి రెండురోజులు రేషన్ డీలర్ కార్డుదారులకుపంపిణీ సేవలుఅందిస్తారుమిగిలిన 12రోజు లు.బినామీలుకార్డుదారులకు సేవలు అందిస్తూ చేతివాటం చూపిస్తున్నార న్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి ఇంత తతంగంజరుగుతున్నవిజిలెన్స్ పౌరసరఫరాల అధికారులుఇప్పటివ రకు ఒక్క రేషన్ షాప్ వైపు కూడా కన్నెత్తిచూసినఅధికారులుకనిపించ లేదన్నఆరోపణలుసర్వత్రావినిపిస్తు న్నాయి. పిఠాపురం ప్రత్తిపాడు పెద్దాపురం కాకినాడ రాజానగరం రాజమహేంద్రవరం మండపేట అనపర్తిఇలావివిధ నియోజకవర్గాల లో కంచే చేను మేస్తున్నట్లుగా అధికారుల తీరుపై ఆరోపణలు వినిపిస్తున్నాయి దీని పైఎన్డీఏ ప్రభుత్వ0 రేషన్ దుకాణాలవద్దఅవకతవకల ను గుర్తించిచర్యలు చేపట్టాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నారు అలాగే రాష్ట్రంలో యువతి యువకులు కొంతమంది బాగా చదువుకుని ఎటువంటి కొలువు లో పని దొరకక ఖాళీగా ఉంటున్న యువతను ఎన్డీఏ ప్రభుత్వం గుర్తించి రేషన్ షాపులు బదిలీ చేసి జీవనోపాధి కల్పించాలని పెద్ద ఎత్తున యువతీ యువకుల నుండి వినిపిస్తున్న మాట.

మనం

మంగళవారం 22- 07 - 2025

# ఆక్సిజెన్ పరికరం పునరుద్ధరణ కు వినతి



**అమలాపురం జూలై 21 మనం న్యూస్:** సినీ డైరెక్టర్ సుకుమార్ ఎంతో ఉదారత తో 40 లక్షల విరాళం అప్పటి కలెక్టర్,స్నేహితులు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబు సహకారం తో రాజోలు ప్రభుత్వ హాస్పిటల్ కు ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటుచేసిన సంగతి విదితమే.కోవిడ్ విపత్తు కాలం లో మే 2021 ను ప్రారంభం చేసారు అనేక మంది కోవిడ్ బాధితుల కు ప్రాణం దానం చేసారు..కానీ ఇప్పుడు ఆ అత్యంత సాంకేతిక పరిజ్ఞానం గాలినుండి ఆక్సిజన్ తీసే పరికరం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం తో పనికి రాకుండా పోయే పరిస్థితి త లెత్తింది.దీనిని వెంటనే పునరుద్ధరణ చేయాలనీ కలెక్టర్ మహేష్ కుమార్. జాయింట్ కలెక్టర్ టి నిషాంతి లకు సుకుమార్ బావ బ్రహ్మాజీ. డి ఈ రాంబాబు వినతి పత్రం సోమవారం అందజేశారు

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం.

ఆచంట వైఎస్ఆర్సిపి తూర్పు పాలెం కార్యాలయం లో కార్యకర్తల సమావేశం






**పోడూరు, జులై 18 మనం న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం వైసీపీ కార్యాలంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ను రాష్ట్ర మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ ముదునూరి మురళీకృష్ణరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులుముదునూరి ప్రసాదరాజు, గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, నియోజకవర్గ పార్టీ పరిశీలకు ఖండవల్లి వాసు జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు,కర్రీ సుభాషిని, పోతుమూడిరామచంద్రరావు,దంపన పోయిన బాబురావు,చింతపల్లి గురు ప్రసాద్,నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు గూడూరి దేవేంద్రుడు పిల్లి నాగన్న,జక్కం శెట్టి చంటి, మెల్లిమెల్లి బాపిరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా శ్రీరంగన్నాధరాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని, మాట నిలబెట్టుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలు అమలుచేయడంలో ప్రజలను మోసంచేసారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో గ్రీన్ ఇండియా మిషన్






**తాడేపల్లిగూడెం, 21జులై 25,మనం న్యూస్:** తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డ్ శ్రీ చైతన్య పాఠశాల లో ఈనెల స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ అనే పేరుతో విద్యార్థులలో చెట్ల ఆవశ్యకతను పచ్చదనం గొప్పదనాన్ని తెలియచేయ లనే ఉద్దేశంతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వివిధ రకాలైనటువంటి ప్లకార్డులను తయారు చేసి తీసుకొచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి సమాజంలో కాలుష్యం ఎంతో పెరిగిపోయింది అని ఈ పరిస్థితిని ఎదుర్కోవాలి అంటే చెట్లను పెంచాలని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కూడా ఒక మొక్కను నాటి సంరక్షించాలని పర్యవరణాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి, టౌన్ %ూ. ×. దీ%. ,శ్రీనివాస్ కోఆర్డినేటర్ రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ ఏవో గంగరాజు డీన్ మూర్తి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బాలబాలికలు పాల్గొన్నారు. ర్యాలీని విజయవంతం చేశారు.


# శ్రీ చైతన్య విద్యార్థుల పర్యావరణ పరిరక్షణ ర్యాలీ




ఆరోగ్యమే మహా భాగ్యం మరియు చెట్లను పెంచడం మన కర్తవ్యం అనే నినాదం తో స్థానిక తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ నిర్వహించారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి అనే నినాదాలతో పబ్లిక్ కిప్ తెలియజేయడం జరిగింది.విద్యార్థులు ర్యాలీ గా తాపేశ్వరం బస్టాండ్ వరకు వెళ్ళి అక్కడ అందరికి మొక్కలు పంచిపెట్టడం జరిగింది అని రీజినల్ ఇంచార్జ్ నరేష్ అన్నారు. ప్రతీ నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో బాగంగా ఈ గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ,అంతే కాకుండా ఈ కార్యక్రమం ద్వారా శుభ్రత గురించి మరియు ఆరోగ్యం పట్ల తీసుకునే జాగ్రత్తల గురించి విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి వారికి అవగాహన కలుగచేశారు.తల్లి దండ్రుల సహకారం తో తమ విద్యార్థుల చేత 500 మొక్కలు నాటించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ అరుణ్,డీన్ రాజు మరియు ఇంచార్జెస్ మల్లికార్జున మరియు చారి పాల్గొన్నారు.

# కైకలూరు పంచాయతీలో కొట్లాది రూపాయల అవినీతి

గ్రామ సర్పంచ్ ను పదవి నుండి తొలగించిన కలెక్టర్




**ఏలూరు /కైకలూరు, జులై 21,మనం బ్యూరో :** నియోజవర్గ కేంద్రమైన కైకలూరు మేజర్ గ్రామపంచాయతీ లో 8 కోట్ల మేర నిధులు దుర్వినియోగం జరిగినట్టు గతంలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేసిన అధికారులు.... అవినీతి జరిగినట్లు నిర్ధారించారు. కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి ఫ్రాడ్ చేసినట్లు నిర్ధారణ కావడంతో ఆమెను సర్పంచ్ పదవి నుండి తొలగిస్తూ ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సోమవారం ఉత్తరంలో జారీ చేశారు. ఈ పరిణామం కైకలూరు రాజకీయ వర్గాల్లో కలకలం చోటుచేస్తుంది. ఎన్నడూ లేని విధంగా కొట్లాది రూపాయలు అవినీతి జరగడంపై ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సర్పంచ్ పదవి నుండి తరలించడంతోనే సరిపోతుందా మరిన్ని చర్యలు ఉంటాయా అని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# నిషేధిత వలలతో చేపల వేట..





ఉపాధి కోల్పోతున్న స్థానిక మత్స్యకారులు..

గోదావరిలో చేపల ఉనికికే ప్రమాదం..

**పోలవరం, జూలై 19 (మనం న్యూస్):** పోలవరం వద్ద గోదావరిలో నిషేధిత ఐలా వలలతో (అప్పడే పుట్టిన చేప పిల్లలను సైతం పట్టే చిన్న వల)తో, చేపలను ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మత్స్యకారులు గత వారం రోజులుగా అక్రమంగా వేటాడి ఇతర ప్రాంతాలకు లారీలతో భారీ స్థాయిలో రవాణా చేస్తున్నారు.దీని వలన మత్స్య సంపద తగ్గి తాము ఉపాధి కోల్పోతున్నామని మత్స్యశాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆదివారం స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం మండలంలో సుమారు 200 మంది మత్స్యకారులు చేపలు వేటాడి జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రాజెక్టు ఎగువన పాపికొండల అభయారణ్యం పరిధి కావడంతో అక్కడ చేపల వేట చేయకూడదని అటవీశాఖ అధికారులు ఆంక్షలు విధించిన నేపథ్యంలో ప్రాజెక్టు ఎగువన చేపల వేటను స్థానిక మత్స్యకారులు నిలిపివేశారు. గత మూడు నెలల క్రితం మత్స్యశాఖ అధికారులు గోదావరిలో మత్స్య సంపదను అభివృద్ధి కోసం లక్షలాది చేపపిల్లలను గోదావరిలో వదిలారు.మళ్ళీ గత నెల రోజులుగా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మత్స్యకారులు నిషేదిత వలలతో అప్పడే పుట్టిన చేపపిల్లలతో సహా పట్టి వేటాడిన చేపపిల్లలను పురుషోత్తపట్నం నుండి ఎగుమతి చేస్తున్నారు. పచ్చి చేపపిల్లలకు భారీ ధర పలుకుతుండడంతో ఎన్ని ఆంక్షలు విధించినా అక్రమార్కులు నిషేధిత వలలతో అక్రమ చేపల వేట కొనసాగిస్తూనే ఉన్నారు. అడ్డుకున్న స్థానిక మత్స్యకారులపై దౌర్జన్యాలకు తెగబడుతున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు నిషేధిత వలల వేటకు పాల్పడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు. ఈ విషయంపై మత్స్యశాఖ సహాయ అధికారి కె మంగారావుని వివరణ కోరగా నిషేధిత వలలతో వేటాడే వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, వలలు, బోట్లు పక్కన పెట్టడం జరిగిందని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అక్రమ విదేశీ క్రిప్టోకరెన్సీ ప్లాట్‌ఫామ్‌లపై కేంద్ర ప్రభుత్వ చర్యలు

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి

**ఏలూరు, జూలై 21, మనం బ్యూరో :** మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ వర్చువల్ అసెట్ సర్వీస్ ప్రొవైడర్ల వివరాలను నమోదు చేస్తుందని, నిబంధనలు అతిక్రమిస్తే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. అక్రమ విదేశీ క్రిప్టోకరెన్సీ ప్లాట్‌ఫామ్‌లపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్ సభలో సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం భారతదేశంలో క్రిప్టోకరెన్సీలు లేదా వర్చువల్ ఆస్తులు నియంత్రణలో లేవని, ఈ కారణంగా ఏ ప్లాట్‌ఫామ్ చట్టబద్ధమో, చట్టవిరుద్ధమో అనే అంశం స్పష్టంగా నిర్ణయించబడలేదని, నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వేదికలను గుర్తించి, చర్యలు తీసుకోవడంలో ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి బదిలిచ్చారు. అలాగే 2022 ఆర్థిక చట్టం ద్వారా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194%ూ%ని ప్రవేశపెట్టి, వర్చువల్ డిజిటల్ ఆస్తుల బదిలీపై 1% పన్ను మినహాయింపు విధించడం జరిగిందని, ఇది ఆఫ్‌షోర్ ఎంటిటీలపై కూడా వర్తిస్తుందని, క్రిప్టో ఆస్తుల వినియోగంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలుమార్లు హెచ్చరికలు, సలహాలు జారీ చేసిందని, వినియోగదారులు, హోల్డర్లు, వ్యాపారులు ఈ క్రిప్టో కరెన్సీల వలన ఎదుర్కొనే ఆర్థిక, ఆపరేషనల్, చట్టపరమైన, భద్రతా నష్టాలపై అవగాహన కల్పించే



ప్రకటనలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేస్తుందని కేంద్రమంత్రి స్పష్టం చేసారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# రైతులకు మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



**ఎమ్మెల్యే దాట్ల కాట్రేనికోన జూలై 21 మనం న్యూస్ :** రైతులకు మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని స్థానిక శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు అన్నారు సోమవారం మండల పరిధిలోని కందికుప్ప సొసైటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం లో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అధ్యక్షులు గా నూకల మూర్తి,త్రి కమిటీ పర్సన్స్ గా కాలాడి వీరబాబు, బొంతు శివ కుమార్ శాసన సభ్యులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రైతు సంక్షేమ మే లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. సొసైటీ అభివృద్ధికి, రైతు శ్రేయస్సు కోసం కృషి చేస్తానని అధ్యక్షులు నూకల మూర్తి తెలిపారు ప్రస్తుతం సంఘం 23 కోట్లు వ్యాపారం చేస్తుందని, నాలుగు కోట్ల ముప్పై లక్షలు డిపాజిట్స్ ఉన్నాయని, గత 19 సంవత్సరాలనుండి సంఘం ఏ గ్రేడ్ లో కొనసాగుతుందని సి ఈ ఓ వై రామ చంద్ర రావు తెలిపారు ఈ కార్యక్రమం లో ఏ ఎం సి చైర్మన్ ఒగూరి భాగ్య శ్రీ, నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, మోకా బాల ప్రసాద్, నూకల దుర్గ, ఉప్పూడి సర్పంచ్ రంబాల రమేష్,, చెల్లి అశోక్, గుత్తుల సాయి,, గోలకోటి వెంకట రెడ్డి, గ్రంధి నానాజీ, మట్టా సూరిబాబు, ఇసుకపట్ల వెంకటేశ్వర రావు, దండుప్రోలు సత్యం, పి ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పోలవరం మండలం డిప్యూటీ ఎంపిడిఓ గా ఎల్. రవికుమార్..



**పోలవరం, జూలై 21 (మనం న్యూస్ ):** పోలవరం మండలం డిప్యూటీ ఎంపిడిఓ గా ఎల్. రవికుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కన్నాపురం పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన ఎల్.రవికుమార్ కు ప్రమోషన్ రావడంతో ఉన్నత అధికారులు ఆదేశాలతో పోలవరం డిప్యూటీ ఎంపిడిఓ గా బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రమోషన్ పత్రాలను ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబుకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందించారు. ఎంపీపీ, ఎంపీడీవోల సహకారంతో ఉద్యోగ విధుల నిర్వహణలో భాగంగా మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని డిప్యూటీ ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన ఎల్. రవికుమార్ తెలిపారు.

# పి4 కార్యక్రమం దేశానికి ఆదర్శం

– ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**రాజమహేంద్రవరం, జూలై 21, మనం న్యూస్ :** పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పి4 బంగారు కుటుంబం – మార్గదర్శి' కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని శాసనమండలి సభ్యుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జరిగిన సచివాలయ వార్డు సిబ్బంది తో ప్రజా ప్రతినిధులు సమీక్షలో పి 4 సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ లుముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 490 బంగారు కుటుంబాలను గుర్తించామని పేర్కొన్న ఆయన, వీరి చిన్నారుల విద్య, తల్లిదండ్రుల ఉపాధి, కుటుంబ అభివృద్ధి కోసం ఉద్యోగులు ప్రాజెక్ట్ రిపోర్టులు తయారు చేయాలని సూచించారు. సమాజం చివరి వ్యక్తి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేలా పి4 కార్యక్రమాన్ని నిబద్ధతతో అమలు చేస్తే రాష్ట్రానికి గర్వకారణ మవుతుందని చెప్పారు. సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరు అట్టడుగున ఉన్న వారికి తోడుగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. సిలిండర్, కరెంట్, నీటి కనెక్షన్ లేని కుటుంబాలు, ఆదాయ వనరులు లేని వారిని బంగారు కుటుంబాలుగా గుర్తించి వారి అభివృద్ధికి మద్దతుగా నిలవాలని తెలిపారు. నగరపాలక సంస్థ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆదర్శంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు పదో తరగతిలో 500కి పైగా మార్కులు సాధిస్తే, వారిని ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఉచితంగా చదివించే విధంగా సీట్లు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం



169 మంది విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించడం గర్వకారణమైందని చెప్పారు. భవిష్యత్‌లో మరింతమంది విద్యార్థులకు ఈ పథకం వర్తించాలనే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా, బంగారు కుటుంబాల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో పాటు పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు, సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విధంగా సేకరించిన సమాచారం ఆధారంగా ప్రత్యేక ప్రాజెక్టుల రూపకల్పనకు ఇది మద్దతు ఇస్తుందని ఆయన వివరించారు.నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్ మాట్లాడుతూ, ఎంపిక చేసిన కుటుంబాల సమాచారం ఆధారంగా మార్గదర్శులను మ్యాపింగ్ చేసి, అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. ఇందుకోసం గ్రామ సభలు రేపటి నుంచి ప్రారంభమవుతాయని, ఆగస్టు 10వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతి కి కృషి చేయండి :ఎమ్మెల్యే దాట్ల

ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం





**కాట్రేనికోన జూలై 21 మనం న్యూస్.** సొసైటీలకు నూతనముగా ఎన్నికవుతున్న కమిటీలు రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండల పరిధిలో ని చెయ్యేరు సొసైటీ అధ్యక్షుడిగా ఎంపికైన త్సవటపల్లి శ్రీనివాస్, సభ్యులుగా పె య్యల ముత్యాలరావు, గుబ్బల రమేష్ లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో రైతులకు అన్ని విధాలా మేలు జరుగుతుందని, సబ్సిడీపై యంత్రాలు అందజేస్తున్నామని, డ్రోన్ ద్వారా వ్యవసాయం చేయటానికి వీలుగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందజేస్తున్నామన్నారు. సొసైటీల ద్వారా భవిష్యత్తులో రైతులకు మరింత మేలు చేసేందుకు. కృషి చేస్తామన్నారు. నూతన సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ చెయ్యేరు సొసైటీని మరింత అభివృద్ధి చేసి రైతులకు మంచి చేసేందుకు డైరెక్టర్లతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. అనంతం స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, నూతన అధ్యక్షులు శ్రీనివాస్ ఇరువురి ని భారీ గజ మాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజ శేఖర్, దాట్ల పృథ్వి, దాట్ల పవన్, మాజీ జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరావు టిడిపి మండల నడింపల్లి సుబ్బరాజు, చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, ఏ ఎం సి చైర్మన్ ఒగూరి భాగ్య శ్రీ ,త్సవటపల్లి నాగేంద్ర (నాగు ), ఉప సర్పంచ్ టి నారాయణ స్వామి, నంద్యాల వెంకన్న బాబు, మంతెన రామరాజు, , ఎంపీటీసీ గుత్తుల సూర్య మహాలక్ష్మి శ్రీనివాస్, కాయల బలరాం, ఉచ్చిల నారాయణ (డాన్ ), గిడ్డి చంటి, కొంకి శ్రీను, సొసైటీ సి ఈ ఓ, గుబ్బల నాగేంద్ర కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆకొండి నాగ రవీంద్ర జోగేశాస్త్రి కి సామాజిక సేవా పురస్కారం



**కాట్రేనికోన జూలై 22 మనం న్యూస్ :** ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రికి రితిక ఫౌండేషన్ సామాజిక సేవా పురస్కారం 2025. కాట్రేనికోనకు చెందిన ఫ్రెండ్లీ క్లబ్ వ్యవస్థాపకుడు, ప్రముఖ వాస్తు జ్యోతిష సిద్ధాంతి బ్రహ్మశ్రీ ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రికి విజయవాడకు చెందిన చెందిన రితిక ఫౌండేషన్ రాష్ట్రస్థాయిలో సామాజీక సేవా పురస్కారము 2025 ను రితిక ఫౌండర్ నిత్యా చారి ప్రకటించారు. సమాజంలో వాస్తు, జ్యోతిషంతో పాటు పలు సామాజిక సేవలకు అందిస్తున్నందుకు ఈ అవార్డుకి ఎంపిక చేసినట్లు తెలిపారు. విజయవాడ లో జరిగిన రితిక ఫౌండేషన్ వార్షికోత్సవంలో వీరికి మొమెంటో అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఫ్రెండ్లీ క్లబ్ సభ్యులతో పాటు,ఫాలోవర్సు, అభిమానులు, గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# నిర్వాశితులకు న్యాయం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన





**వెలేరుపాడు : 21, జులై:( మనం న్యూస్):** ముందుగా ముంపునకు గురవుతున్న గ్రామాలను 41 కాంటూర్ పరిధిలో కలిపి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వెలేరుపాడు ప్రధాన సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ మండలంలోని ముంపుకు గురవుతున్న సుద్దగుంపు, తాట్కూర్ గొమ్ము కాలనీ, నడిమిగొమ్ము, ఎర్రబోరు, పాతపూచిరాల, మద్దిగట్ల, పడమటిమెట్ట,చాకరపల్లి కుర్రాజులగూడెం,గీగావారి గుంపు తదితర పల్లపు గ్రామాలు 41 కాంటూర్లో కలిపి వెంటనే నష్టపరిహారం అందించాలన్నారు. ప్రతి ఏడాది గోదావర వరదల వలన ఆయా గ్రామాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. ఆ గ్రామాలు ప్రస్తుతం 45 కంటూర్ పరిధిలో ఉన్నాయని వెంటనే వాటిని మార్చాలని పేర్కొన్నారు.వరదల సమయంలో ఉండేందుకు చోటు లేక ఉపాధి లేక నరకయాతన అనుభవిస్తున్నారు. గత పది ఏళ్లుగా వారు ముంపుకు గురవుతూ అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుంది. వారి సమస్యను తెలియజేస్తూ ప్రభుత్వ కార్యాలయం చుట్టూ ప్రజాప్రతినిధులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకునే వారే కరువయ్యారు. వెంటనే పల్లపు ప్రాంతాలను 41 కంటూర్ పరిధిలో కలిపి పునరావాసం కల్పించాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ నిర్వాసితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు జగన్నాధపురం140, నడింగొమ్ము కాలనీ 23,కుటుంబాలు వేలేరుపాడు సెంటర్లో 94, కుటుంబాల పేర్లు కు ప్యాకేజి వర్తింపచెయ్యాలి అని హౌస్ స్ట్రక్చర్, ఆర్ అండ్ ఆర్ భూమి విలువలు అన్ని ఒకటే సారి ఇచ్చి తరలించాలని, అలాగే 2017, వ సంవత్సరంతో కటఫ్ డేట్ తో సంబంధం లేకుండా 18, సంవత్సరాల నిండినప్రతీ ఒక్కరికి ప్యాకేజీ అమలు చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాసు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నుండి ఎండి. మునిర్,కారం.దారయ్య, బాడిశ. రాము,కంగాల.గంగరాజు సిపిఎం నుండి ధర్మల.రమేష్,మడివి. దుర్గారావు కాంగ్రెస్ పార్టీ నుండి కొల్లూరి. సత్తిపండు,వలగాని. సమయ్య, ఇబ్రహీం ఎం ఎల్ పార్టీ ప్రజాపంద పార్టీ నుండి సిరికొండ. రామారావు, కరటం. ముత్యాలరావు,గడ్డాల.ముత్యాలు జీఎస్పీ నుండి బంధం. ప్రసాద్ ఉకే. ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ, శెట్టిబలిజ కళ్యాణ మండప నిర్మాణాన్ని పూర్తిచేసే బాధ్యత నాది

మంత్రి రామానాయుడు.

రూ 3 కోట్ల పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పితాని.





**పాలకొల్లు, జులై 21,మనం ప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా పూలపల్లి ప్రాంతంలో గత టిడిపి ప్రభుత్వంలో రూ కోటిన్నరతో తలపెట్టిన గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండప నిర్మాణం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పూలపల్లి లో రూ 3 కోట్లతో కళ్యాణ మండప పునర్నిర్మాణ పనులకు మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మంత్రి రామానాయుడు అధ్యక్షత వహిస్తూ గత టిడిపి ప్రభుత్వంలో కళ్యాణ మండపం నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కోటి రూపాయలు మంజూరు చేయగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అప్పట్లో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తయిందని, మరో విడత 50 లక్షలు మంజూరైన వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రూపాయి పని కూడా నోచుకోక వెనక్కి వెళ్ళిపోయాయి అన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణ మండపం పూర్తి చేస్తానని ఎన్నికల సమయంలో మాట ఇవ్వడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో పాలకొల్లు వచ్చిన చంద్రబాబు, యువ గళం యాత్రలో లోకేష్ ల దృష్టికి తీసుకువెళ్లగా నిధులు మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ సంక్షేమ శాఖలో నాలుగు కోట్లు బడ్జెట్ ఉంటే మూడు కోట్లు నిధులు తీసుకువచ్చా అన్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎమ్మెల్యేగా గెలిచాను అంటే బీసీ,ఎస్సీ లేనని అందులో గౌడ శెట్టిబలిజ ప్రధాన పాత్ర పోషించారు అన్నారు. నన్ను ఆశీర్వదించిన మీ రుణం తీర్చుకునేలా కళ్యాణ మండపం పూర్తి చేసి త్వరలోనే ప్రారంభోత్సవం జరుపుకునేలా ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. తెలుగుదేశం అంటే బీసీలని, బీసీలు అంటే తెలుగుదేశం అని అందులోనూ అత్యధికంగా గౌడ శెట్టిబలిజ సామాజిక వర్గీలు అండగా ఉంటారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ మాట్లాడుతూ గౌడ శెట్టిబలిజ సామాజిక వర్గానికి అన్ని వసతులతో కూడిన కళ్యాణం మండప నిర్మాణం జరుగుతుందంటే మంత్రి రామానాయుడు కృషియేనని అభినందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పటికీ బడ్జెట్ లో ఉన్న నాలుగు కోట్లలో మూడు కోట్లు తీసుకువచ్చారంటే కష్టతరమైనదేనన్నారు. మన సామాజిక వర్గానికి అండగా ప్రేమగా నిలిచే మంత్రి రామానాయుడు ను పార్టీలకు అతీతంగా మనమంతా ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళ్యాణ మండప నిర్మాణాన్ని ఆయన పూర్తి చేస్తారని నమ్మకం నాకు ఉందని ఎమ్మెల్యే పీతాని తెలిపారు.సమాజంలో బీసీలు ముఖ్యంగా గౌడ శెట్టిబలిజ సామాజిక వర్గీయులు ఐక్యమత్యంతో మంచి మార్గంలో పయనిస్తారని తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాణానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్తిబాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, సామాజిక వర్గ ముఖ్య నాయకులు మేకా కోటేశ్వరరావు, గుబ్బల వేణు, పితాని వెంకట్, పెచ్చేటి బాబు, కోడి విజయభాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, చిట్టూరి సీతారామాంజనేయులు, శిలం వాసు, అంగర కుమార్, కాగిత సూర్యనారాయణ, చిట్టూరి ఏడుకొండలు, బొక్క గంగాధర్, దొమ్మేటి ఏసు, కుక్కల సత్యనారాయణ, కడలి ఆంజనేయులు, మునేంద్ర, గుబ్బల ఏడుకొండలు, తదితరులు వేదిక అలంకరించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ, ఇతర ముఖ్యఅతిథిలను, సామాజిక వర్గ పెద్దలను గజమాల వేసి ఘనంగా సత్కరించారు. జ్ఞాపికలు అందజేశారు. మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు.

# పదవులు అలంకార ప్రాయానికి కాదు అభివృద్ధి చేసి చూపించాలి తోట నరసింహం



.అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ నేను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

**జగ్గంపేట జూలై 21: మనం న్యూస్.** కాకినాడజిల్లాజగ్గంపేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న తోట నరసింహం విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలపై వివరణ ఇచ్చారు. ముఖ్యంగా తను చేసిన ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంటూ సంబోధించుకుంటున్నాడు తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి ఏ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చా రో తెలియజేయాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ముఖ్యంగా 2014 ఎన్నికల్లో వైయస్సార్సీపి తరపున గెలిచి తెలుగుదేశం పార్టీలో నియోజకవర్గ అభివృద్ధి కోసం మారడం జరిగిందని అప్పుడు నాతో పోటే ఎంపీగా తెలుగుదేశం పార్టీలో నరసింహం కొనసాగుతున్నారని ఎంపీగా నాకు ఏమాత్రం సహకారం అందివ్వలేదని జగ్గంపేట నియోజకవర్గం 350 కోట్ల రూపాయలతో మల్లవరం ఎత్తిపోతల పథకం, రింగ్ రోడ్డు, సామర్లకోట గోకవరం రోడ్డు, కిర్లంపూడి సామర్లకోట రోడ్డు ఈ మూడు రోడ్లు పూర్తి చేస్తే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని కానీ అప్పటి ఎంపీగా ఉన్న తోట నరసింహం రాజుపాలెం రామవరం రోడ్డు అడిగాడు గాని దానిపై దృష్టి పెట్టక బాధ్యత లేక ఎక్కడికి పోయిందో తెలియదని అన్నారు. ఇప్పటికీ ఆ రోడ్డు పరిస్థితి ఎలా ఉందో మీ అందరికీ తెలిసిన విషయంకదా అని అన్నారు. ఆ రోడ్లో రామవరం లో పెద్ద పెద్ద గుంతలు ఉంటే వాటిని గ్రావెల్ బూడిదతో పూడ్చ టం జరిగిందని నువ్వు రోజు ఆ రోడ్డు మీద వస్తున్నావ్ ఒక్కసారైనా దృష్టి పెట్టావని అడిగారు. మోడల్ డిగ్రీ కాలేజ్ తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నాం ఎక్కడో జగ్గంపేటకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతం జతాద్రి కొండపై 25 సెంట్లు శంకుస్థాపన చేసి విద్యార్థులు విద్యార్థునులు వెళ్లడానికి అవకాశం లేని ప్రాంతం కావడంతో అప్పటి జగ్గంపేట వైస్ ప్రెసిడెంట్ కోర్టుకు వెళ్లి దాన్ని నిలుపుదల చేయటంతో మళ్లీ జగ్గంపేట నడిబొడ్డులో సర్వాంగ సుందరంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో శంకుస్థాపన చేయటమే కాకుండా ఒక సంవత్సరంలో పూర్తి చేసి మళ్లీ ఆయనతోనే ప్రారంభించడం జరిగిందని అన్నారు. మంత్రి పదవి చేసేనని గొప్పగా చెప్పుకుంటున్నాడు ఆ శాఖకు సంబంధించిన రిజిస్టర్ కార్యాలయం కూడా నిర్మించలేని స్థితిలో ఆయన మంత్రి పదవి వెలగబెట్టా రన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకానికి 63 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించి తాళ్లూరు, రాజపూడి, య ర్రంపాలెం, బొర్రంపాలెం లిఫ్ట్ లను ఏర్పాటు చేసుకున్నామని తెలియజేశారు. టిడిపి ప్రభుత్వం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి రైతు పక్షపాతిగా నిధులు కేటాయించారని దీంట్లో నీ పనోడితనం ఏమీ లేదని ఎమ్మెల్యే అన్నారు. మల్లవరం ఎత్తిపోతల పథకానికి 130 కోట్ల కేటాయించి 20 శాతం పనులు పూర్తి చేస్తే దానిని జగన్ రెడ్డి పక్కన పెట్టినప్పుడు నువ్వు గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు ఇన్చార్జిగా పని చేశావు అప్పుడు జగన్మోహన్ రెడ్డి ని అడిగి మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఎందుకు అనిపించలేదు నీకు అని ప్రశ్నించారు. అప్పటి ఎమ్మెల్యే చేతగాని వాడిగా ఉన్నాడు కాబట్టే నిన్ను ఇన్చార్జి చేశారని చెప్పుకున్నావు కదా మరి నీకు ఆ ఎత్తిపోతల పథకం కనపడలేదా అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను శాసనసభ్యులు అయిన తర్వాత అభివృద్ధి సంక్షేమం మీద దృష్టి పెట్టానని నియోజకవర్గం లోని నాలుగు మండలాల అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకున్నానని వాటి దస్తాలను విలేకరులకు చూపించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కత్తిపూడి కాకినాడ, సామర్లకోట, గోకవరం ప్రత్తిపాడు సామర్లకోట, ఇలా నియోజవర్గంలోని నేషనల్ హైవే కన్వర్టీటీ లను కలుపుతూ ఒక రింగ్ రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి కేంద్రమంత్రి ఘట్కారి గారిని కలవడం జరిగిందని దానికి సంబంధించిన వివరాలను కూడా విలేకరులకు చూపించారు. అక్టోబర్ నుండి ఈ ప్రాజెక్టు కూడా మొదలవుతుందని అన్నారు. వీటన్నిటి పైన బహిరంగ చర్చకు నువ్వు సిద్ధమా అంటూ ఆయన పలు ప్రశ్నలు అందించారు. ప్రజా క్షేత్రం ఉంటూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం చేయటమే లక్ష్యంగా పనిచేయాలని పదవులను అలంకారప్రాయంగా అలంకరించి నేను ఇన్ని పదవులు అనుభవించాలని చెప్పుకోవడం తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి మేలుఏం జరిగిందో తెలియజేయాలని జ్యోతుల నెహ్రూ అభివృద్ధి చేయటానికే పార్టీలు మారిన పదవులు అలంకరించిన ప్రజల కోసమే పని చేస్తానని అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా జ్యోతుల నెహ్రూ ఎప్పుడూ కొనసాగుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జనసేన నాయకులు ఉలిసి ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు రాజకీయాలు తారాస్థాయికి చేరాయి వైయస్సార్సీపి పోడూరు మండల అధ్యక్షులు కొర్రపాటి వీరస్వామి



కూటమి ప్రజాప్రతినిధులు మద్యం మాఫియా నడిపిస్తున్నారు.

అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన వైసిపి పోరాటాలు ప్రజల పక్షాన ఆగవు.

**పోడూరు జులై 21 మనం న్యూస్ :** రాష్ట్రం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు తారాస్థాయికి చేరాయని పోడూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కొర్రపాటి వీరస్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం అక్రమ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలతో సాగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుండడంతో వైసీపీలోని కీలక నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని మండి పడ్డారు. 2014%-%19లో చంద్రబా బు,ఆయన ప్రభుత్వంలోని మంత్రులు,సన్నిహితులపై దాదాపు 13 అవినీతి కేసులు ఉన్నాయని, ఇందులో మద్యం కుంభకోణం కేసు కూడా కీలకమైందన్నారు.ఈ కేసులను నిర్వీర్యం చేసేందుకు నేడు చంద్రబాబు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుంటున్నారని విమర్శించారు. 2014%-%19 మధ్య లిక్కర్ స్కాంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని,అలాంటి చంద్రబాబు ఇప్పుడు అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన వారిపై కక్షసాధింపుతో ఎదురు కేసులు పెట్టిస్తున్నారని.వైసీపీ హయాం లో ఒక్క బెల్ట్ షాపు కూడా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ లేదని, ప్రభుత్వమే పారదర్శకంగా మద్యం దుకాణాలు నిర్వహించిందన్నారు.కానీ నేడు ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నా యని, కూటమి ప్రజాప్రతినిధులు మద్యం మాఫియా నడిపిస్తున్నారని తెలియజేశారు.అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన వైఎస్ఆర్సిపి తరఫున ప్రజల పక్షాన పోరాటాలు ఆగవనే విషయాన్ని స్పష్టం చేస్తున్నామన్నారు.

# మంత్రి నిమ్మలను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన పలు సొసైటీల చైర్పర్సన్లు









**పాలకొల్లు, జూలై 21,మనం ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ను పాలకొల్లు నియోజకవర్గం లోని సొసైటీలకు నియమితులైన పలువురు చైర్ పర్సన్లు మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, బొకేలు అందజేసి, దుస్సాలువాలు తో కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో లంకల కోడేరు సొసైటీ చైర్ పర్సన్ పెన్మెత్స సత్యనారాయణ రాజు, శివదేవుని చిక్కాల సొసైటీ చైర్ పర్సన్ వడ్డే సోమచంద్రశేఖర్, తిలపూడి సొసైటీ చైర్పర్సన్ కామిశెట్టి రంగారావు, నారిన మెరక సొసైటీ చైర్ పర్సన్ డేగల సత్యనారాయణ, తదితరులు ఉన్నారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఆయా సొసైటీల పర్సన్ లు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేట మండలం రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంది... మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం



**జగ్గంపేట జులై 21: మనం న్యూస్.** జగ్గంపేట మండలంలో రామవరం, కాండ్రేగుల, మల్లి శాల గ్రామాలలో యూరియా అందుబాటులో లేదు మిగతా అన్ని గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం ప్రకటనలో తెలియజేశారు. రెండు మూడు రోజుల్లో ఆ మూడు గ్రామాల్లో కూడా యూరియా అందుబాటులోకి వస్తుందని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని యూరియా తీసుకు వెళ్లవలసిందిగా కోరుతున్నామని నరసింహం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్యామ్ పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మిధున్ రెడ్డి అరెస్ట్ : ఆచంట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు

ఇది పూర్తిగా అక్రమ కేసు.

అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల దృష్టిని మరల్చలేరు.

ఇలాంటి అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం.



**పెనుమంట్ర జులై 21 మనం న్యూస్ :** రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని అరెస్టు చేశారని,దిన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆచంట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు తెలియజేశారు.ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ సోమవారం మార్టేరు నాలుగు రోడ్డుల కూడలిలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తమ నిరసనలను తెలియజేశారు.ఈ సందర్భంగా పోడూరు మండల జడ్పిటిసి సభ్యుడు గుంటూరి పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన తారస్థాయికి చేరుకుందని పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాజంపేట ఎంపీ విధున్ రెడ్డిని అక్రమంగా ఏ రకంగా అరెస్టు చేశారో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఇటువంటి దుచ్చర్యలు కూటమి ప్రభుత్వానికి తగవని దుయ్యబట్టారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడిని అరెస్టు చేస్తున్నారంటే ఏ విధమైన సాక్షాదారాలు లేకుండానే వాళ్ళు సొంతంగా సాక్షాలను సృష్టించుకుని పథకం ప్రకారం సిఐడి ద్వారా అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు.ఇది పూర్తిగా అక్రమ కేసు అని ప్రజల తరపున పోరాడే వారి గొంతు నులమడం తప్ప మరొకటి కాదు అన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఎంపీ మిధున్ రెడ్డిని అరెస్టు చేశారని,ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా ప్రజలు దృష్టిని మలచలేరని,రెడ్ బుక్కు రాజ్యాంగం అంటే అక్రమ కేసులు,అరాచక పాలన, తప్ప ఇంకేమీ లేదని అన్నారు.కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ అని తీసుకువచ్చి వీధి వీధిలో బెల్ట్ షాపులు పెట్టి రాత్రి పగలు తేడా లేకుండా అమ్మిస్తున్నారని,అయినా కూడా చంద్రబాబు పరిపాలనలో కంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే అవినీతి అనేది లేకుండా రాష్ట్రనికి ఆదాయం ఎక్కువ వచ్చిందని తెలిపారు.తదనంతరం పెనుమంట్ర మండల జడ్పిటిసి సభ్యురాలు కర్రీ గౌరీ సుభాషిణి రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి అవినీతి మచ్చా లేని కుటుంబంగా పేరుగాంచిన పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి కుటుంబం కేవలం జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటున్నారనే కారణం చేత, అక్రమ అరెస్టు చేశారు తప్పితే మిథున్ రెడ్డి ఎటువంటి అవినీతికి పాల్పడలేదని ఇలా జగన్మోహన్ రెడ్డి వెంట తిరిగే వారిని అరెస్టులు చేస్తే జగన్ చేసే పోరాటాలను ఆప వచ్చని అనుకుంటున్నారని అయితే అరచేయిని పెట్టి సూర్యుడి కాంతిని ఎలా అయితే ఆపలేమో జగన్మోహన్ రెడ్డి పోరాటాలను కూడా ఆపలేము అనే సంగతి కూటమి నాయకులు తెలుసుకోవాలని అన్నారు.పోడూరు మండల కన్వీనర్ పిల్లి నాగన్న మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు పై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టులను రాష్ట్రంలో ప్రజలు ఎవరు హర్షించరని స్పష్టం చేశారు, రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు అన్నది తండ్రి కొడుకులు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇలాంటి అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగంగానే జరుగుతున్నాయని వైఎస్ఆర్సిపి నాయకులు పై జరుగుతున్న ఈ దాడులను పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, అలాగే న్యాయపరంగా పోరాడతామని తెలియజేశారు.అంతేకాకుండా రాజకీయాలలో ప్రత్యర్థులను శత్రువులుగా చూడడం మంచి పద్ధతి కాదని రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి పిలుపుని అందుకుని ఎటువంటి కార్యక్రమాల్లోనైనా పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని నొక్కి వక్కాణించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి గురు ప్రసాద్, సర్పంచ్ మట్టకుమారి,వైఎస్ఆర్సిపి నాయకులు కోట వెంకటేశ్వరరావు,గొట్టుముక్కల ఏసురత్నం, కర్రీ వేణు, గుబ్బల వీరబ్రహ్మం,తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సారాయి కేసులలో పరారీ లో ఉన్న ముద్దాయిలకు రిమాండ్



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 21(మనం న్యూస్):** సోమవారం నాడు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్సుమెంట్ ఏలూరు మరియు డిస్ట్రిబిక్ట్ ప్రోహిన బిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ డి పి ఇ వో ఏలూరు జిల్లా ఆదేశాలు ప్రకారం జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో కుక్కునూరు మండలం లో నాటు సారాయి కేసులలో పరారీ లో ఉన్న శ్రీధర వేలేరు గ్రామము నుండి భూక్యా సూర్యం మరియు జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామానికి చెందిన మధ్యాహ్నపు ధర్మారావు మరియు జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం గ్రామానికి చెందిన కుక్కల రవిబాబు అను ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని జంగారెడ్డిగూడెం కోర్టు నందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు ఈ దాడులలో జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఎస్.ఐ. ఎస్ ఎన్ ఎస్ సుబ్రహ్మణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలియజేశారు

మనం

మంగళవారం 22 - 07 - 2025

# విజయవాడ వేదికగా షిరా డైమండ్స్...

- ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్..
- ఓపెనింగ్ ఆఫర్‌గా బంగారు ఆభరణాలపై 50% ఫ్లాట్ తగ్గింపు..
- డైమండ్ క్యారెట్ ధరలపై 25% తగ్గింపు ప్రకటించిన..: వ్యవస్థాపకులు



**గాంధీనగర్ జులై 21 మనం న్యూస్: :** విజయవాడను స్థానికులకే కాకుండా ఇతర ప్రాంతాల వానికి సైతం మహానగరంగా మార్చే ప్రక్రియలో నగరంలో ఆధునిక జీవన శైలిని పెంపొందించడం ఎంతో అవసరమని.. ఈ నేపథ్యంలో విజయవాడ వేదికగా షిరా డైమండ్స్ ప్రారంభించడం అభినందనీయమని, ఆహ్వానించతగిన సందర్భమని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహార & వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని సాయి నగర్ శ్రీ గాయత్రి కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో సోమవారం గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన షిరా డైమండ్స్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సం?దర్భంగా మంత్రి మాట్లాడుతూ., షిరా డైమండ్స్ వంటి ఈ తరం మెచ్చే అధునాతన వేదికలు మన యువ తరాలకు అనుగుణంగా డిజైన్లను రూపొందించడంలో వారి వినూత్న విధానాన్ని తాను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. కష్టమర్లు నచ్చే డిజైనింగ్స్‌తో షిరా డైమండ్స్‌కు మరింత మంచి ఆదరణ లభించాలని మంత్రి ఆశించారు. షిరా డైమండ్స్‌ను విజయవాడలో ఏర్పాటు చేసిన వ్యవస్థాపకులు శ్రీజ తిప్పల, లీలా యెమెనేని ఆధునిక దృష్టి, కృషి అభినందనీయమని ప్రశంసించారు. సహవ్యవస్థాపకురాలు శ్రీజ తిప్పల మాట్లాడుతూ., షిరా డైమండ్స్ 18 సంవత్సరాల అనుభవం కలిగిన లెగసీ బ్రాండ్. విజయవాడలో ప్రారంభించబడిన మూడవ స్టోర్ ఇది... ఈ స్టోర్ నగరవాసుల ఆభరణాల అవసరాన్ని పూర్తిగా తీర్చగలదని అన్నారు. షిరా డైమండ్స్‌లో పోల్కి, కుందన్, డైమండ్, బంగారం ఆభరణాలతో సహా అన్ని వర్గాలకు చెందిన విభిన్న శ్రేణిని డిజైన్‌లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా పెళ్లి ఆభరణాలలో ప్రత్యేకత కలిగి ఉన్నామని, సరసమైన బడ్జెట్‌లలో ఇవి లభిస్తాయని అన్నారు. గ్రాండ్ ఓపెనింగ్ ఈఫర్లలో భాగంగా షిరా డైమండ్స్ బంగారు ఆభరణాలపై 50% ఫ్లాట్ తగ్గింపు, డైమండ్ క్యారెట్ ధరలపై 25% తగ్గింపు, పోల్కీ ఆభరణాలపై తయారీ ఛార్జీలు లేదా వృధా రుసుములు ఉండవని అన్నారు. "ఇది విజయవాడ ప్రజలకు న్యూ ట్రీట్" అని సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# శక్తి యాప్ తో మహిళలకు భద్రత

ధవళేశ్వరం సీఐ టి. గణేష్



**ధవళేశ్వరం, జూలై 21, మనం న్యూస్ :** శక్తి యాప్ మహిళల భద్రతకు ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళలందరూ వారి వారి మొబైల్స్ నందు ఈ యాప్ ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని ధవళేశ్వరం సీఐ టి. గణేష్ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే ధవలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ డౌన్లోడ్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 పై పాఠశాలలు, కళాశాలలు, రద్దీ ప్రాంతాలలో పోలీస్ సిబ్బందితో పాటు శక్తి టీం బృందాలు విస్తృతంగా అవగాహన కల్పించారు. శక్తి టీం బృందాలు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు రైల్వే స్టేషన్, షాపింగ్ మాల్స్, పట్టణ కేంద్రంలోని వివిధ ముఖ్యమైన కూడళ్లలో విద్యార్థిని విద్యార్థులతో పాటు మహిళలకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ మహిళల సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా రక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ స్టేషన్ కు వెళ్లవలసిన అవసరం లేకుండా శక్తి ద్వారా డయల్ 112మరియు ఎస్.ఓ.ఎస్ (%బాూబా%) బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేశారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుచున్న , ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ నేరాలు, మోసాలు, మహిళలు/చిన్నపిల్లల పై జరిగే నేరాల గురించి తెలిసిన వెంటనే డయల్ 112 మొదలగు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం ఎస్ఐ హరిబాబు, ఎస్.బి. ఎ.ఎస్.ఐ. సుభాకర్, శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ గోవిందు, కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఈ సీజన్‌లో రోజూ నారింజ జ్యూస్‌ను తాగాల్సిందే.. ఎందుకంటే..?

నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లలో పోషకాలు అధికంగా ఉంటాయి. చాలా మంది కేవలం జ్వరం వచ్చినప్పుడు మాత్రమే ఈ పండ్లను తింటారు. కానీ వాస్తవానికి ఈ పండ్లను మనం రోజూ తినాలి. అప్పుడే పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. అయితే రోజూ పండ్లను తినడం కష్టంగా ఉందని భావించేవారు లేదా సమయం లేదని అనుకునేవారు నారింజ పండ్లను జ్యూస్‌లా తయారు చేసి స్టోర్ చేసుకోవచ్చు. దీన్ని రోజూ ఒక కప్పు మోతాదులో అయినా తాగుతుండాలి. ఇలా నారింజ పండ్ల రసాన్ని రోజూ తాగితే అనేక లాభాలు కలుగుతాయి. 200 ఎంఎల్ మోతాదులో ఈ రసం తాగితే 110 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఇందులో సహజసిద్ధమైన చక్కెరలు 21 గ్రాములు, ప్రోటీన్లు 2 గ్రాములు, ఫైబర్ 1 గ్రాము ఉంటాచి.

### రోగ నిరోధక శక్తికి..

నారింజ పండ్ల రసంలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోజుకు మనకు కావల్సిన విటమిన్ సిని 100 శాతం అందిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మాదిరిగా కూడా పనిచేస్తుంది. ఈ జ్యూస్‌లో విటమిన్ బి9, పొటాషియం, మెగ్నీషియం, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ వంటి పోషకాలు కూడా అధికంగానే ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీంతో తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో రోగాలు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

### గుండె ఆరోగ్యానికి..




నారింజ పండ్ల జ్యూస్‌లో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. నారింజ పండ్ల రసంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని తాగడం వల్ల రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ పోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

### కిడ్నీ స్టోన్స్ సమస్యకు..

నారింజ పండ్ల జ్యూస్‌ను రోజూ సేవిస్తుంటే కిడ్నీల్లో ఉండే రాళ్లు కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం పీహెచ్ విలువ సమ స్థాయిలో ఉంటుంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. మూత్రం ధారాళంగా వస్తుంది. నారింజ పండ్ల రసంలో ఉండే విటమిన్ సి వల్ల మన శరీరం మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను అధికంగా శోషించుకుంటుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. రక్తం తయారవుతుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. ఈ జ్యూస్‌ను తాగుతుంటే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. శరీరం ఉత్తేజంగా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తారు, చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఇలా నారింజ పండ్ల రసాన్ని రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# శిల్పం ఎలా ఉన్నా, చదివించే లక్షణం ముఖ్యం





ఎ వే మ ూ రి స త్య నా రా య ణ (వేమూరి సత్యం) కథారచయితగా, సినీ రచయితగా ఎన్నదగిన కథలు రాశారు. 'జ్యోతి' మాస పత్రికకు ఎడిటర్‌గా పని చేస్తూ కొన్ని వందల కథలను ఎంపిక చేసి ప్రచురించారు. ఒకప్పుడు ఆంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించిన 'మీరా' నవలా రచయిత్రి సత్యంగారి డిస్కవరీనే! అలాంటి సత్యంగారు ఇటీవల ఒక అరుదైన ఫీట్ చేశారు. తన ఎనభయ్ ఏళ్ళ వయసులో 'ఎనభయ్‌లో ఇరవై' అంటూ మొదటి కథాసంపుటిని ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయనతో చిన్న సంభాషణ! ఎనభయ్ ఏళ్ళ వయసులో మొదటి కథా సంపుటి! ఎలా ఉంది మీ అనుభూతి? అనుభూతి ఆశించి పుస్తకం తీసుకురాలేదు. ఒక స్నేహితుడి ఆలోచన, నా శ్రీమతి ప్రోత్సాహంతో యాంత్రికంగానే మొదలుపెట్టి పుస్తకం తెచ్చాను. పుస్తకం వచ్చి మంచి అనుభూతిని మిగిల్చింది. చివరలో నా ఎనభై ఏళ్ళ ప్రయాణం పేరుతో రాసిన ఒక చిన్న వ్యాసం నా జీవితాన్ని క్లుప్తంగా రికార్డ్ చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. పుస్తకం మొదటి పరిచయ కార్యక్రమం కూడా నా 80వ పుట్టినరోజు వేడుకతో కలిపి కుటుంబ సభ్యుల మధ్య సాహితీ మిత్రుల మధ్య జరగడం దాదాపు ఆనందాశ్రువులు తెచ్చేంత అనుభూతినే మిగిల్చింది. ఐ యామ్ హాపీ! ఈ పుస్తకంలో మొదటి కథను డెబ్బయ్యవ దశకంలో రాశారు. దాన్ని మళ్ళీ యాభయ్ ఏళ్ళ తరువాత 2024లో తిరగ రాశారు? ఈ కాలంలో రచయితగా మీలోను, మీ దృక్పథంలోను వచ్చిన మార్పును కథ తిరగ రాసినప్పుడు కథలో చోటు చేసుకోకుండా జాగ్రత్త పడ్డారు. దీని వలన మీరు సాధించిన అదనపు ప్రయోజనం ఏదయినా ఉన్నదా? ఈ సంపుటి ప్రచురించే క్రమంలో నా మొదటి కథ గురించి ఆలోచించినప్పుడు నేను గ్రహించినది ఏమిటంటే, ఒక అనూహ్య సంఘటన నన్ను స్పందింప చేసి ఆ కథగా ఎవాల్వ్ అయింది అని. ఆ కథను రాసినప్పటి ప్రతి ఇప్పుడు లేకపోయినా నాకు స్పష్టంగా గుర్తుండటం వలన తిరగ రాయగలిగాను. ఆ కథ ఎలా వుండి ఉంటుందో జ్ఞాపకం చేసుకుని రాసాను. ఇలా ఎందుకు రాసాను అంటే అప్పటి నా స్పందనను, సంఘర్షణను శాశ్వతం చేసుకోవడానికే. బహుశా మొదటగా రాసి జాగ్రత్త పరచని ఆ కథ ఇప్పటి కథకి దగ్గర గానే ఉంటుంది అనుకుంటున్నాను. ఎందుకంటే నా స్వభావంలో ఎలాంటి మార్పు లేదు గనుక. మీ కథలు కొన్ని ఓపెన్ ఎండెడ్‌గా ఉంటాయి. అలా ఉంచడం వలన పాఠకుడు తనకు కావలసిన ముగింపు ఏదో తాను వెతుక్కునే సౌలభ్యం ఉంటుంది. కానీ అలా ఓపెన్ ఎండెడ్‌గా వదిలేయడం రచయిత బలహీనత కాదా? తానేం చెప్పదలచుకున్నాడో అది స్పష్టంగా కథలో చెప్పాలి కదా? ఓపెన్ ఎండెడ్‌గా ఉంచడం ఉంచకపోవడం అనేది ఒక కథ ముగింపుకి రచయిత ఎన్నుకునే వ్యూహం మీద ఆధారపడి ఉంటుంది. ఓపెన్ ఎండెడ్‌గా ఉంచకుండా రచయిత ముగింపు చెప్పినా ఆ ముగింపు నచ్చకపోతే పాఠకుడు తనకు నచ్చిన ముగింపు తాను రాసుకుంటాడు. మరెందుకు అలా ఓపెన్ ఎండెడ్‌గా ఉంచడం అంటే అది రచయిత నిర్ణయం. మీరు కథ రాసే పద్ధతి? కథకి సంబంధించిన ఆలోచన అనే మొలక మనసులో పడ్డాక నెమ్మది నెమ్మదిగా ఆకులు తొడుగుతూ, రెమ్మలుగా పెరుగుతూ వస్తుంది వస్తువు. అయితే నాకున్న ఒక ప్రత్యేకమైన అలవాటు వలన, అనుకున్న కథని రాయడానికి ముందే స్నేహితులకి, ఇంట్లో సభ్యులకి కథగా చెప్తాను. ఇలా ఒక నేరేషన్ నుంచి మరొక నేరేషన్ లోకి ప్రయాణించడంలో వాక్యాలు అలవోకగా వచ్చి చేరతాయి, పాత్రలు పుడతాయి, వస్తువు చివరకు ఒక కథగా ఎవాల్వ్ అవుతుంది. అలా ఎవాల్వ్ అయిన కథని రాసి పక్కన పడేసి మరో వారం తరువాత తీరికగా చదువుకుంటాను. లోపాలు సరి చేసుకుంటాను. ఆ తరువాత ఒకరికో ఇద్దరికో చూపించి అభిప్రాయం తీసుకుని మళ్ళీ తిరగ రాస్తాను. మూడోసారి రాసే వెర్షన్ ఫైనల్ కథగా పాఠకుడి ముందుకు వస్తుంది. కథలు సరే, నవల రాసే ఉద్దేశం ఉందా? అంతకుముందు లేదు. ఇప్పుడు వుంది. యెస్! నా జీవితం, నా అనుభవాలు, నా పోరాటాలు, నా ఆనందాలు, దుఃఖాలు, వీటితో పాటుగా నా జీవితం లోని కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులు, అందరినీ తలచుకుని, ఆ బంధాల మధ్య ఉన్న ఆరోహణా అవరోహణలు అన్నీ గుదిగుచ్చి ఒక నవలగా తేవచ్చేమో! కొంత వాస్తవమూ, కొంత కల్పనా కలిపి నవల రాయగలనేమో! చూడాలి. ఈ తరానికి మీరిచ్చే సలహా? ప్రత్యేకంగా ఏమీ లేదు. రాయాలనుకున్నపుడు రాయండి. రాసిన వాటి గురించి మిత్రుల తోనూ, మీ ముందుతరం రచయితలతోనూ చర్చించండి. శిల్పం ఎలా ఉన్నా కథకి చదివించే లక్షణం ముఖ్యం అని నేను నమ్మి చెపుతున్నాను. అలా కాకుండా మరోలా రాసి మెప్పించగల ప్రతిభ మీలో ఉంటే రాయండి. అంతా మీ ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది. ఎంత రాసినా, ఎలా రాసినా చదవడం మాత్రం ఆపొద్దు. నిరంతర పఠనం మిమ్మల్ని పుటం పెడుతుంది.

# వర్షాకాలం డల్ అవ్వకండి.. మీ బాడీని, మైండ్‌ని రిఫ్రెష్ చేసే 5 ఎఫెక్టివ్ టిప్స్ మీకోసం..!



వర్షాకాలంలో చాలా మందికి బద్ధకంతో పాటు నిద్రమత్తు పెరిగిపోతుంది. కొన్ని చిన్న చిన్న మార్పులతో మన బాడీని, మైండ్ ని ఫ్రెష్ గా, చురుగ్గా ఉంచుకోవచ్చు. ఈ టిప్స్ పాటిస్తే వానాకాలం కూడా ఫుల్ ఉత్సాహంగా ఉంటారు. ఈ చిట్కాలు మీకు పక్కా యూజ్ అవుతాయి. వర్షాకాలంలో చాలా మందికి సోమరితనం, నిద్రమత్తు పీడిస్తుంటాయి. అబ్బో.. బెడ్ వదిలి ఏ పనీ చేయబుద్దే అవ్వట్లేదు అనిపిస్తుంటుంది కదా..? కానీ చిన్న చిన్న మార్పులతో మన డైలీ లైఫ్ ని కొద్దిగా చురుగ్గా మార్చుకోవచ్చు. మీ బాడీని, మైండ్ ని ఫ్రెష్ గా ఉంచేందుకు కొన్ని ఈజీ టిప్స్ ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### వెలుతురును పెంచండి

ఈ మబ్బుల వాతావరణంలో ప్రకాశం తగ్గిపోతుంది. ఇది మీ బ్రెయిన్ ను కన్ఫ్యూజ్ చేసి ఇంకా రాత్రే అనే సిగ్నల్ పంపుతుంది. దీని వల్ల నిద్రలేమికి కారణమయ్యే మెలటోనిన్ హార్మోన్ ఎక్కువగా రిలీజ్ అవుతుంది. దీనికి బదులుగా పగలు కిటికీలు తెరిచి ఇంట్లోకి ప్రకాశాన్ని రానివ్వండి. అవసరమైతే పగటిపూట కూడా రూమ్ లైట్స్ వేసుకోండి. వర్షం తగ్గిన తర్వాత బాల్కనీ లేదా ఇంటి పైకి వెళ్లి కాసేపు వెలుతురులో గడపండి. ఇది మీ శరీరంలోని బయోలాజికల్ క్లాక్ ను సెట్ చేస్తుంది.

### చిన్నపాటి వ్యాయామం

చలిలో దుప్పటిలో హాయిగా పడుకోవడం కంఫర్ట్ గా అనిపించినా.. అది మీ శరీర చురుకుదనాన్ని తగ్గిస్తుంది. వారం రోజులుగా అలసిన ఫీలింగ్ వస్తుంటే.. ఇంట్లోనే కొన్ని చిన్న వ్యాయామాలు చేసి చూడండి. మెట్లు ఎక్కడం, ఇంటి పనులు చేయడం, లైట్ స్ట్రెచింగ్, యోగా, లేదా ఫోన్ లో మాట్లాడుకుంటూ ఇంట్లో నడవడం కూడా మంచిదే. మీకు ఇష్టమైన పాటకు డాన్స్ చేయండి.. ఇది బాడీని ఉత్సాహంగా ఉంచుతుంది. రోజుకు కనీసం 20 నిమిషాలు కేటాయించండి.

### ఫుడ్స్ విషయంలో జాగ్రత్త

వర్షాకాలం అంటే సమోసా, పకోడీ అంటూ నోరు ఊరుతుంది కదా..? కానీ ఇవి జీర్ణానికి భారంగా మారతాయి. దీనికి బదులుగా సులభంగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోండి.. వేపుడు కూరగాయలు, పప్పు, సూప్ లు, పండ్లు, సలాడ్ లు వంటివి. అలాగే బాడీ డీహైడ్రేట్ అవ్వకుండా గోరువెచ్చని నీరు, అల్లం టీ, తులసి టీ వంటి తేలికపాటి డ్రింక్స్ తీసుకోవడం మంచిది. షుగర్ ఎక్కువగా ఉండే కూల్ డ్రింక్స్, డెజర్ట్స్‌ని అవాయిడ్ చేయండి.

### వాతావరణాన్ని ఫ్రెష్ గా ఉంచండి

వర్షాకాలం కిటికీలు మూసి ఉంచినప్పుడు గది లోపల గాలి ప్రవాహం తగ్గిపోతుంది. ఒక్కోసారి ఇది విసుగును పెంచుతుంది. ఎప్పటికప్పుడు కిటికీలు తెరిచి తాజా గాలిని ఇంట్లోకి రానివ్వండి. సిట్రస్, పుదీనా, రోజ్మేరీ వంటి ఎసెన్షియల్ ఆయిల్స్‌ను డిఫ్యూజర్‌లో వాడడం ద్వారా మానసిక ఉల్లాసం వస్తుంది. లేదంటే కాటన్‌పై కొన్ని చుక్కలు వేసి పీల్చినా సరిపోతుంది. అవసరమైతే చల్లటి నీటితో ముఖాన్ని, చేతులను కడుక్కోవడం వల్ల తక్షణమే రిఫ్రెష్ అవుతారు.

### నిద్ర పరిమితిని నియంత్రించండి

వర్షం పడుతుంటే ఎప్పుడైనా పడుకుని నిద్రపోవాలనిపిస్తుంది. కానీ పగటిపూట ఎక్కువగా నిద్రపోతే.. మీరు మరింత అలసటతో బాధపడతారు. రాత్రి 7 నుంచి 8 గంటల క్వాలిటీ నిద్ర తీసుకుంటే చాలు. మీకు నిద్ర వస్తుంటే 20 నుంచి 30 నిమిషాలు చిన్న నాప్ తీసుకోవచ్చు. అయితే అరగంట కంటే ఎక్కువ నిద్రపోతే.. మీరు గాఢ నిద్రలోకి వెళ్లిపోతారు. దాని వల్ల మేల్కొన్న తర్వాత మరింత బరువుగా అనిపిస్తుంది. వర్షాకాలం బద్ధకాన్ని తెచ్చినా.. మనసుకు ఆహ్లాదాన్ని కూడా ఇస్తుంది. ఈ చిన్న చిట్కాలను పాటిస్తే.. మీరు సోమరితనాన్ని వదిలించుకొని రోజంతా చురుగ్గా ఉండగలరు. ప్రకాశవంతమైన గది, సరైన ఆహారం, తేలికపాటి వ్యాయామం, స్వచ్ఛమైన వాతావరణం.. ఇవే మీ బద్ధకానికి చెక్ పెట్టే అద్భుతమైన మార్గాలు.

# మోకాలి నొప్పికి సూపర్ సొల్యూషన్..! ఈ న్యాచురల్ రెమెడీస్ ట్రై చేయండి.. మ్యాజిక్ జరుగుతుంది..!



ప్రస్తుతం మోకాలి నొప్పి ఒక కామన్ ప్రాబ్లమ్ అయిపోయింది. వయసు పెరిగే కొద్దీ ఇది ఎక్కువగా కనిపించడమే కాదు.. ఇప్పుడు యువతలో కూడా వర్క్ స్ట్రెస్, కదలకుండా కూర్చునే లైఫ్ స్టైల్ వల్ల ఈ నొప్పి వస్తుంది. నడవాలన్నా, రోజువారీ పనులు చేయాలన్నా, ఇంటి పనులు చేయాలన్నా ఈ నొప్పి చాలా ఇబ్బంది పెడుతుంది. మోకాలి నొప్పిని ఫస్ట్ ఇంట్లో ఉండే కొన్ని పదార్థాలతో సహజంగానే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కొబ్బరి నూనె బాడీకి సేఫ్ అయిన న్యాచురల్ ఆయిల్. ఇది వాపు తగ్గించే గుణాలు కలిగి ఉంటుంది. కొబ్బరి నూనెతో కలిపి వాడే కొన్ని సహజ పదార్థాలు మోకాలి నొప్పిని తగ్గించడంలో పక్కా హెల్ప్ చేస్తాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

అశ్వగంధ పొడి బాడీకి ఎనర్జీ ఇవ్వడంలో ఫేమస్. కొద్దిగా అశ్వగంధ పొడిని కొబ్బరి నూనెలో కలిపి మోకాలిపై నెమ్మదిగా మసాజ్ చేయండి. ఇది నొప్పిని తగ్గించడమే కాదు.. కండరాలకు శక్తి ఇవ్వడంలో కూడా సపోర్ట్ చేస్తుంది. యూకలిప్టస్ ఆయిల్ లో చల్లదనం, వాపు తగ్గించే గుణాలు ఉంటాయి. ఇవి నొప్పిని ఫాస్ట్ గా తగ్గిస్తాయి. కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్ ను కొబ్బరి నూనెతో కలిపి మోకాలిపై మర్దన చేస్తే చాలు. కొబ్బరి నూనెలో కొద్దిగా కుంకుమపువ్వు కలిపి గోరువెచ్చగా చేసి మోకాలిపై రాయండి. కుంకుమపువ్వులో ఉండే సహజ గుణాలు నొప్పిని తగ్గించి ఎనర్జీని అందిస్తాయి.